

# తిలక్
# సాహితీ సందర్శనం

## సాహితీవేత్తల వ్యాస సంకలనం

గౌరవ సంపాదకులు : పెనుగొండ లక్ష్మీనారాయణ
సంపాదకుడు : కె. శరచ్చంద్ర జ్యోతిశ్రీ

# వ్యాస సూచి

**I. నివాళి**

జవాబురాని ప్రశ్న - శ్రీశ్రీ 7

తిలక్ జీవన రేఖలు 8

**II. మా మాటలు**

తిలక్‌నూ ఆలపిస్తూ... - గౌరవ సంపాదకులు 11

సందర్శనానికి ముందుగా... - సంపాదకుడు 13

కృతజ్ఞతలు. - సంపాదకుడు. 31

**III. తిలక్ గ్రంథాలకు ముందుమాటలు - కథలు, నాటికలు, నాటకాల పరిచయం**

1. "తెలుగు వాఙ్మయానికి వన్నె తేగలరని..." - కోలవెన్ను రామకోటేశ్వరరావు 33
2. "మావాడు-మహ గట్టివాడు' - కుందుర్తి ఆంజనేయులు 37
3. తిలక్ జ్ఞాపకాలు : మరీ పాతవీ, ఆ తరవాతవీ - నండూరి రామమోహనరావు 43
4. విశ్వసాహిత్యంలో ఉత్తమ కథలతో దీటువచ్చే కథలు (శ్రీతిలక్ వచన రచనలు) - నిడమర్తి ఉమారాజేశ్వరరావు 49

**IV. తిలక్ సాహిత్యంపై సమీక్షలు - విశ్లేషణలు**

1. విస్పష్ట అంతఃచైతన్య కవితావాణి - ఆవంత్స సోమసుందర్ 74
2. 'తనలో తానొక ఏకాంత సౌందర్యం రచించుకున్న స్వాప్నికుడు' - రా.రా. 81
3. తిలక్ కవిత్వంలో భావ ఔన్నత్యం - కశింకోట ప్రభాకరదేవ్ 93
4. తిలక్ కవిత్వ తత్వం - కాళూరి హనుమంతరావు 99

5. తిలక్ భావాల తళుకు – కె.వి.రమణారెడ్డి 108

6. తిలక్ కవిత్వంలో విషాద అలంకారికత – ఆర్వియార్ 114

7. అనుభూతివాది తిలక్ – అద్దేపల్లి రామమోహనరావు 120

8. గోరువంకలు – వినిపించని కువకువలు 131

– బేతవోలు రామబ్రహ్మం

9. తిలక్ వచనకవిత్వంలోని భాషావిశేషాలు 135

– ఆచార్య తంగిరాల వెంకట సుబ్బారావు.

10. కాంతి జలపాతం – అనుముల కృష్ణమూర్తి 155

11. యుద్ధంపై తిలక్ కవితాయుద్ధం – కె. శరచ్చంద్ర జ్యోతిశ్రీ 161

12. మనం మరచిపోతున్న మంచి కథకుడు తిలక్ 165

– అంపశయ్య నవీన్

13. తిలక్ కథానికలు – జీవిత వాస్తవికత 171

– రాచపాళెం చంద్రశేఖరరెడ్డి

**V. తిలక్ స్మృతులు – సాహిత్య సమీక్షలు – విశ్లేషణలు**

1. "లోక బాల్య" తిలక్ – శ్రీశ్రీ 177

2. శిఖరారోహణ – వరవరరావు 179

3. తిలక్ అసంపూర్ణ మహాకావ్యం "మంచులు" 191

– శ్రీ మల్లవరపు విశ్వేశ్వరరావు

4. "నువ్వులేవు నీ పాటవుంది" తిలక్ కవితారహస్యం ఒక అన్వేషణ 193

– సుధాకిరణ్

5. తిలక్ "తపాలా బంట్రోతు" కవిత పుట్టుక 205

– ఆచార్య తంగిరాల వెంకట సుబ్బారావు

6. మల్లెపూవు – ఆదివిష్ణు 214

7. సిద్ధాంతాలను మెచ్చని తిలక్ – దాశరథి 219

8. కవిత్వవేది మానవతావాది శ్రీబాలగంగాధర తిలక్ 222

– కొండముది శ్రీరామచంద్రమూర్తి

9. ఆత్మీయ మిత్రుడు తిలక్ – పిలకా గణపతిశాస్త్రి 229

10. కథకుడు, కవి బాలగంగాధర తిలక్ – బుచ్చిబాబు 233

11. కవికుల తిలకుడేనా తిలక్?
కాదు - కథకుల కస్తూరి తిలకం గూడా! - మునిపల్లె రాజు 242

**VI. అనుబంధం 1**

**తిలక్ ఏమన్నారంటే...!**

1. కవిత్వం అంటే...! - తిలక్ (అసంపూర్తి వ్యాసం) 246
2. 'సాహిత్యరంగంలో విధి నిషేధాలు చెల్లవు' - తిలక్ 249
3. కథలు వ్రాయడం ఎలా? - తిలక్ 253
4. గాంధీ జీవితం... ఒక మహాకావ్యం! - తిలక్ 257
5. "వసుధైకమయిన ఒక సంస్కృతికీ,
భవిష్యత్తుకు దృష్టి సారించడం అవసరం!" 263
- తిలక్‌తో బాసాని సుదర్శన్ రెడ్డి ఇంటర్వ్యూ.
6. 'వచన గేయమొక్కటే ఆధునిక కాలానికి తగ్గ ప్రక్రియ'
తిలక్‌తో కొన్ని గంటలు - వాసమూర్తి 270

**తిలక్ లేఖలు**

7. 'జీవిత యథార్థాలను కవితా రమణీయకతలనూ తిలకించిన తిలక్' 284
- ఆవంత్స సోమసుందర్‌కు తిలక్ లేఖలు
8. మరికొందరు ప్రముఖులకు తిలక్ లేఖలు 303

**అనుబంధం 2**

**తిలక్ రచనల కాల పట్టికలు**

1. తిలక్ రచనలు - రచనా కాలం 312
2. గోరువంకలు - పద్య కవితా సంపుటి - రచనా కాలం 313
3. అమృతం కురిసిన రాత్రి కవితా సంపుటిలో కవితలు - రచనా కాలం 314
4. ఉపయోగపడిన పత్రికలు, పుస్తకాల పట్టిక 318

# తిలక్‌నూ ఆలపిస్తూ ...

తిలక్‌ను గురించి తిలక్ రచనల గురించి ఎందరెందరో ఎన్నెన్నో వ్యాఖ్యలు విమర్శలు విశ్లేషణలు చేశారు. ఆ ఆవిష్కరణలన్నింటి సమాహారమే ఈ వ్యాస సంకలనం.

తిలక్ తెలుగు సాహిత్యాన్ని విస్తృతంగా ప్రభావితం చేసిన రచయిత. మేమంతా శ్రీశ్రీ నిర్మించిన మార్గ పథికులమైనా తిలక్‌నూ ఆలపిస్తూ సాగిన వాళ్లమే!

భావకవులలో అభ్యుదయ కవి, అభ్యుదయ కవులలో భావకవి అని ఉభయ కుశలోపరిగా తిలక్‌ను అర్థం చేసుకున్న వారూ ఉన్నారు.

“అభ్యుదయ కవితా యుగపు ప్రధాన లక్షణమైన ‘అంతర్జాతీయ భావనా’, ‘సంకుచితమైన జాతి మతాల సరిహద్దుల్ని చెరిపివేసి’, ‘అకుంఠిత మానవీయ పతాకను ఎగురవేసే’ తత్వమూ గల అభ్యుదయ కవి కంఠమతనిది” అంటూనే “తిలక్ కవిత అభ్యుదయ కవిత్వం కొన్ని పాళ్ళు, భావకవిత్వం కొన్ని పాళ్ళు కలసిన మిశ్రమరూపం” అని కుందుర్తి వ్యాఖ్యానించగా “ ఇది అర్ధజరతీయ న్యాయవతుగా వున్న వ్యాఖ్య. సగం అటూ సగం ఇటూ వుండటమనేది పొసగని విషయం” అని అరసం ఆర్వియార్ తీర్పు చెప్పారు.

“పునాది ఆధారంగా భావకవి, అభ్యుదయ కవితా వికాసం జరిగిన సాంఘిక నేపథ్యంలో గొంతు విప్పిన భావకవి. అభ్యుదయ కవిత్వ తాత్విక భూమిక తిలక్‌కు వస్తుతః లేదు. కవిత్వం ద్వారా సమాజాన్ని మార్చాలని తపించేవాళ్ల కవిత్వ ప్రకంపనలని కలిగించే ప్రయత్నం తిలక్ చెయ్యలేదు.” అని ఆర్వియార్ చేసిన నిర్ధారణ సమంజసమైనదని మా భావన.

విశ్వసాహిత్యంలోని ఉత్తమ కథలలో దీటువచ్చే కథలు తిలక్‌వి అని తిలక్ సాహిత్యాన్ని వెలుగులోకి తెచ్చిన ఆనాటి విశాలాంధ్ర ప్రచురణాలయం సంపాదకులు నిడమర్తి ఉమారాజేశ్వరరావు అభిప్రాయం.

“జీవితం మీద ప్రగాఢమైన విశ్వాసం, గౌరవం గల తిలక్ తన కథానికల్లోనూ వాటినే ప్రదర్శించారు. కృత్రిమతకు ఆలవాలమైపోతున్న తెలుగు కథానికను వాస్తవిక మార్గంలోకి మళ్లించడానికి కృషిచేసిన రచయితల్లో తిలక్ కూడా ప్రముఖులే” అని రాచపాళెం చెప్పటాన్ని మేము సమంజసమైనదిగా భావిస్తున్నాం.

"భావి దూర తీరాలకు
చేరువగా విహరిస్తూ
జీవనాడి స్పందించే
రుధిర మధువు లందించే
యువకవి లోక ప్రతినిధి
నవభావాంమృత రసధుని
కవితాసతి నొసట నిత్య
రస గంగాధర తిలకం
సమకాలిక సమస్యలకు
స్వచ్ఛస్ఫాటిక ఫలకం"

అని తిలక్ సాహిత్య స్థానాన్ని నిర్దేసించిన మహాకవి శ్రీశ్రీ పలుకులతో మేము గొంతు కలుపుతున్నాం. తిలక్‌కు స్మృత్యంజలి ఘటిస్తున్నాం. మూల్యాంకనలు, పునర్ మూల్యాంకనలూ సాహిత్యంలోనే కాదు అన్నిటా అవసరమే. ఈ పుస్తకం తిలక్‌ను, వారి సాహిత్యాన్ని మరోసారి మూల్యాంకం గావించడానికి అవకాశం కలిగిస్తుదని మా అభిప్రాయం. పలువురిపై ఇటువంటి పుస్తకాలు రావాల్సిన అవసరాన్ని ఈ పుస్తకం మరొకసారి గుర్తుచేస్తుందనుకుంటున్నాం.

తిలక్ సాహిత్యంపై ఎన్నో వ్యాసాలు వెలువడ్డాయి. అన్ని ప్రయత్నాలలోలాగానే కొన్ని మాకు లభించి వుండకపోవచ్చు. దొరికిన వాటిలో కొన్నిటిని వదిలేశాం. ఈ వ్యాసకర్తలందరూ తెలుగు సాహిత్యానికి సుపరిచితులే. కొందరు మనల్ని వదిలి వెళ్లిపోయారు. వారికి మా జోహార్లు.

డాక్టర్ ఆవంత్స సోమసుందర్ గారిని మేమెప్పటికీ గుర్తుంచుకుంటాం. వారు మాకొక నిత్యస్ఫూర్తి. ఇతర వ్యాస రచయితలకు కృతజ్ఞతలు.

ఈ పుస్తకం ఇలా వెలుగులోకి రావటంలో శరత్‌ది ప్రధాన కృషి. నాది తోడ్పాటు మాత్రమే. 1946 సాహిత్య పాఠశాల పాఠాలు, అరసం ఏడుపదుల ఉద్యమ ప్రస్థానం పుస్తకాలను ఇలాగే వెలువరించాం. నాకీ గౌరవాన్ని కల్పించిన సోదరుడు శరత్‌కు ధన్యవాదాలు.

నా ఈ నాలుగు మాటలను చదివిన మీకు మప్పిదాలు.

**గుంటూరు,**
**17-6-2016.**

**పెనుగొండ లక్ష్మీనారాయణ**
గౌరవ సంపాదకులు
అరసం జాతీయ కార్యదర్శి.

# 'మావాడు-మహా గట్టివాడు'

**- శ్రీ కుందుర్తి ఆంజనేయులు**

ఆధునిక కవితారంగంలో - అంటే శ్రీశ్రీ యుగంలో - తమ రచనలు గ్రంథ రూపంలో రాకపూర్వమే యావదాంధ్ర దేశంలో ఉత్తమ కవులుగా లబ్ధ ప్రతిష్ఠులైనవారు ముగ్గురున్నారు. వారిలో తిలక్ ఒకడు; మిగిలిన ఇద్దరూ శ్రీశ్రీ, అజంతాలు. దీనికి కారణం, శ్రీశ్రీలోనైతే, ఆయన గేయాలలో పెల్లుబికిన అపూర్వ భావవిప్లవం. ఆయన రాసిన ప్రతి గేయమూ ప్రతి తెలుగువాడి గుండెలో ప్రతిధ్వనించింది. అభ్యుదయ కవితా యుగానికి ఆయనే ఆద్యుడని అంగీకరింపజేసింది. మిగిలిన యిద్దరిలో ఈ ప్రతిష్ఠకు కారణం ప్రధానంగా వారు సాధించుకున్న శైలీ రమ్యత. అజంతా మొత్తంమీద పదో పన్నెండో గేయాలు మాత్రమే రాసి తనదైన ఒక సొంత శైలిని నిర్మించుకున్న ప్రతిభావంతుడు. తిలక్ అంతకంటే విస్తృతంగా, బహుముఖంగా రాసి తన శైలిని స్థాపించుకున్నాడు. కవిత్వం కొద్దిగా రాసినా, ఎక్కువగా రాసినా తన సొంతమని చెప్పుకోదగిన శైలిని స్థాపించుకోలేనివాడు సాహిత్య చరిత్రలో నిలదొక్కుకోలేడు. నన్నయ్య, తిక్కన, శ్రీనాథుడు, పోతన, పెద్దన- పేర్లు అన్నింటికీ ఈ శైలి సంబంధం వుండనేవుంది. ప్రేమ కవుల్లో కృష్ణశాస్త్రి గారికి అగ్రతాంబూలం ఇవ్వడం కూడా ఇందుకే. అభ్యుదయ కవితా యుగంలో వందలమంది కవులు ఒకేరకమైన భావాలను కవిత్వంలో ప్రకటించినప్పటికీ వారిలో బహుస్వల్ప సంఖ్యాకులు మాత్రమే కవులుగా చెలామణి కావడానిక్కూడా ఇదే కారణం. ఈ మాటలు చెప్పినందువల్ల ప్రతిపాదిత వస్తువుకంటే, తత్ప్రయోజనం కంటే శైలికి అధిక ప్రాధాన్యమిస్తున్నాననే అపోహ ఎవరూ పడనవసరం లేదు. కవిత్వంలో శైలికిగల ప్రాధాన్యాన్ని వివరించడం, తిలక్ సర్వ పాఠకులకు ఆకర్షణీయమైన శైలీవిన్యాసం చేశాడని చెప్పడం మాత్రమే దీని ఉద్దేశం.

వచన కవితా ప్రక్రియను పరిపుష్టం చేసిన కొద్దిమందిలో తిలక్‌కు ప్రత్యేక స్థానం వుంది. ఈ నాడు చాలావరకు పరిపక్వమైన వచన గేయపు శైలికి అతను ఎంతో దోహదం చేశాడు. వచన గేయపు శైలిలో తిలక్ చూపిన ఒడుపులవల్ల ఆ ప్రక్రియ సంప్రదాయ పద్య కవితాభిమానులను కూడా చాలా వరకు వశపరుచుకుంది. సంప్రదాయ వాదుల మెప్పు మనకెందుకని వాదించే తీవ్రవాదులు వుంటారని కూడా నాకు తెలుసు. కాని, ఒక కొత్త ప్రక్రియ సాహిత్యంలో స్థిరపడటానికి చేసే ప్రయత్నంలో సంప్రదాయ వాదుల ఆమోదం కూడా ఒక ముఖ్యమైన ఘట్టమని నేననుకుంటాను. తమ ప్రతిభా సంపన్నతచేత వచన కవితా ప్రక్రియను ఈ మజిలీకి చేర్చిన కొత్తతరం కవుల్లో తిలక్ పేర్కొనదగినవాడు.

వచన కవిత నేడు ప్రధానంగా రెండు రకాలైన శైలులను ఆశ్రయించుకొని ప్రయాణం చేస్తూ వున్నది. ఒకటి సమాస బాహుళ్యమూ, సంస్కృత లేక ఆంగ్ల భాషా శబ్ద ప్రదర్శనమూ, ఉక్తిలో గ్రాంథికచ్ఛాయలూ కలిగి పద్యమూ వచన గేయమూ అనే భేదం మాత్రమే మిగుల్చుకుని పూర్వకావ్య భాషా సంద్రాయానికి చేరువగా నడుస్తున్న శైలి. రెండవది, వ్యావహారిక భాషా వాదాన్ని జీర్ణించుకుని ప్రజల పలుకుబడిలోని మెళకువలను సంగ్రహించుకుని, తెలుగు నుడికారంలోని సొగసులను ఆవిష్కరించుకుంటూ, వర్తమాన కాలపరిస్థితులకూ సమకాలీన ప్రజల హృదయాలకూ దగ్గరగా నడుస్తున్న శైలి. తెనుగుభాషా, భావ వికాసోద్యమాలకు ఆద్యులైన గిడుగు, గురజాడల ఆశయాలకు యీ రెండవ శైలి నిజమైన వారసురాలు; మొదటిది నన్నయాదులనుండి వస్తున్న కావ్య భాషా సంప్రదాయానికి దగ్గిరచుట్టము. ప్రజల భాషలో నుండి సహజంగా వచ్చిన శబ్దాలుగాని, పదబంధాలుగాని, అలంకారాలుగాని, నుడికారపు సొగసులుగాని ప్రకటించగలిగినంత శక్తివంతంగా భావాన్ని – కావ్యభాషా సంబంధాలుగల కవితా సామాగ్రి ప్రకటించలేదనేది అనుభవంలో ప్రతివారికీ, ప్రతికవికీ తెలిసిన విషయమే. కాని కావ్యం రాయడం మొదలుపెట్టగానే తాను ఏదో ఒక పై అంతస్తులో వున్నాననే భ్రాంతిని పొందడంవల్ల ఆ అంతస్తుకు తగిన భాష కావ్యభాషే అనే మూఢవిశ్వాసంవల్ల కవులు కృత్రిమత్వమనే రొంపిలో దిగబడిపోవడం జరుగుతున్నది. కవిత్వం ప్రజలకు దూరం కావడానికి యిదే మొదటి కారణం. ఈ కావ్యభాష అనే సంకెలను తెంచుకోలేక పోవడం, గ్రాంథిక పలుకుబడిని తప్పనిసరిగా ఆదరించవలసిరావడం, సంప్రదాయ ఛ్ఛందస్సులనూ కొంతవరకు మాత్రాచ్ఛందస్సులనూ వాడే సందర్భాలలో తప్ప వచన కవితా ప్రక్రియా రంగంలో అడుగుపెట్టిన వారికి ఏ మాత్రం అవసరం వుండదు. అయితే పూర్వ వాసనలను

# తిలక్ కథలు

## 1. అద్దంలో జిన్నా!

'యం.ఏ. జిన్నా అద్దం ముందు నిలబడ్డాడు. జిన్నా వెనుక యెంతోమంది మహమ్మదీయులుంటారు. జిన్నా తనకు తానొక మనస్సుగా, భావంగా కనిపిస్తాడు అద్దంలో. తన మనస్సు రథికుడు ఆ రథాన్ని తను నడిపిస్తున్నాడు. మహమ్మదీయులందరూ ఆ రథ చక్రాలకి కట్టుబడివున్నారు.

అజ్ఞానం క్రియకీ, కర్మకీ కారణం. జ్ఞానం సమాధికీ నిదానానికి కారణం. ఆ అజ్ఞానాన్ని తాను భ్రమలతో ఆశలతో పోషిస్తాడు!

తన మనస్సు తన భావాన్ని నిజానికి నమ్మలేదు. తనలో వుండే ఒక అధికార వాంఛ ఆ భావాన్ని యితరుల్ని నమ్మమంది. తన స్వార్థం పవిత్రమైనది. తన స్వార్థం లేనిదే తానూ, ముస్లిం జగత్తూ అర్థంలేనివైపోతారు.

జిన్నా తన కారుమీద తిరిగివస్తున్నాడు. రక్తం, శవాలు కనపడుతాయి. శవాలపక్క తన 'భావం' కనపడింది జిన్నా ఉలిక్కిపడతాడు. ఆ రక్తానికి ఏ జాతీ ఏ భేదమూలేదు. ఆ రక్తం మనిషికన్న మనస్సుకన్న గొప్పది. ఆ రక్తం మానవుడి పవిత్రతనీ మానవుడి మానవత్వాన్నీ తెలుపుతుంది.

జిన్నా కారు మలబారు హిల్సువైపు వెళ్తోంది. జిన్నా తన భావాన్ని వెంబడిస్తున్నాడు. జిన్నా చేతిలో వార్తా పత్రిక వుంది. ఒక మాట కోసం ఒక భావంకోసం మనుషులు మనుషుల్ని వీధుల్లో పొడుచుకుంటున్నారు. మాటలు చచ్చిపోవు, మనుష్యులు చచ్చిపోతారు. మనిషి మాటను సృష్టించాడు. మాట మనిషిని బంధించింది.

ఎవరినో పొడిచినట్టూ ఎవరిచేతనో పొడవబడినట్టూ ఊహించుకున్నాడు జిన్నా. దోషిలా బాధపడ్డాడు. మనిషిలా జాలిపడ్డాడు. సంఘంలా జలదరించాడు. విశ్వంలా విస్తుపోయాడు. తన భావం కోసం ఇంత జరిగింది. కొందరు తనకోటును తిరగేసి తొడిగారు. కొందరు పూల మాలలు వేశారు.

ఒక భావంతో జిన్నా పదికోట్లమందిని ముప్ఫైకోట్లమందినుండి వేరుచేశారు. రాజకీయవేత్తల పనియే వేరు చెయ్యడం.

కోటువిప్పిన జిన్నా గుండెమీద రక్తపు మరక కనపడింది. ఆ రక్తపు మరక "నీ

భావం అబద్ధం. అనవసరం. నేనే నిజం. భావంకన్న, మనుష్యులకన్న, ప్రభుత్వాల కన్న, సిద్ధాంతంకన్న, నేనే నిజం" అంది.

అతని మనస్సుకి అతని మనస్సు, అందులోని బలీయ, భయంకర స్వభావం కల 'అహం' కనిపించాయి. జిన్నా 'నీ భావం నాకు వద్దు. నీ భావం అనేకమందిని చంపింది' అంటాడు.

అహం ఎర్రగా యెదురుతిరిగింది. జిన్నా తలవంచాడు. సాంఘిక మతపరమైన ఒక మూర్ఖతని తాను పురిగొల్పాడు. ఆ మూర్ఖతకి తానూ తల ఒగ్గాలి. నాయకుడు అజ్ఞానాన్ని అభివృద్ధి చెయ్యాలి. ఆజ్ఞానం బలమైనది జ్ఞానం చురుకైనది.

పత్రికా విలేఖరులు సందేశం కోరగా జిన్నా అసహజమైన చిరునవ్వుతో 'నా భావం నశించదు నా భావాన్ని రథంలా పరుగెత్తించండి' అంటాడు. రథం పరుగెత్తింది.

జిన్నా అద్దంలో తన గుండెను చూసుకున్నాడు. ఆయాను పిలిచి, "ఈ రక్తపు మరకను చెరిపెయ్యి" అంటాడు. గుండెను చూపిస్తూ.

"అది చెరగదు ప్రభూ" అంటుంది ఆయా.

జిన్నా ఉలిక్కిపడతాడు. అద్దంలో చూసుకుంటాడు. అద్దంలో జిన్నా గొప్పవాడు. జిన్నా వెనుక పదికోట్ల మంది మహమ్మదీయుల, యిరవైకోట్ల కళ్ళల్లో .
ఇదీ జిన్నా కథ.

ఇందులో శ్రీ తిలక్ జిన్నాభావం రెచ్చగొట్టిన దారుణ మత వైషమ్యాలను, ఫలితంగా పారిన రక్తపుటేరులను అద్దంలో చూసినట్టు చూపెట్టాడు. మరపురాని రీతిలో మలిచాడు.

జిన్నాను మనముందే యేమిటి తన ముందే తనను దోషిగా నిలబెట్టారు. ఈ కథ కావ్యత్వాన్ని అందుకుందంటే అతిశయోక్తి కాదనుకుంటాను.

## 2. కదలే నీడలు!

ఒక యువతి, యువకుడు రోడ్డుమ్మట పోతూవుంటారు. బ్లాకౌట్ చెయ్యబడిన విద్యుద్దీపాలు నగరపు మెల్లకళ్ళలా వుంటాయి.

ఆమెతో మాట్లాడుతూ తన చేతిని అతడు జేబులోనికి పోనిచ్చి తిరిగి తీసివేస్తాడు. చీకట్లో యేమీ కనబడవంటాడతను.

మరీ స్పష్టంగా కనిపించి భయపెడతాయి మన ఊహలు బాధలు అంటుందామె. కొంతదూరం పోయాక మీరేం ఆలోచిస్తున్నారు అని అడుగుతాడతను.

'ఏం లేదు' అంటుందామె.

# IV తిలక్ సాహిత్యంపై సమీక్షలు - విశ్లేషణలు

## విస్పష్ట అంతఃచైతన్య కవితావాణి*

- శ్రీ ఆవంత్స సోమసుందర్

రచయితగా తిలక్ సర్వసంపూర్ణమైనవాడు. సమగ్రతర వ్యక్తిత్వమాతనిది. అతను రచనా వ్యాసంగం ప్రారంభించిన పదహారో ఏటనుంచి పుంఖాను పుంఖాలుగా రచనలు సాగించాడు. మధ్యలో సుమారు పదేళ్ళ ఆధివ్యాధి పీడితుడైనా అతని లేఖిని ఆగలేదు. వివిధ ప్రక్రియా బంధురంగా సాగుతూనే వచ్చింది. మధురమైన పద్యరచనా, ముక్తచ్ఛంద కవితా రచనలూ, రమణీయమైన కథారచనా, నవల, నాటిక, నాటకాదులన్నింటా అతని ప్రతిభాన్విత కౌశలాన్ని చూపి గౌరవ ప్రపత్తు లార్జించాడు.

ఆంగ్ల సాహిత్యంలో లార్డు బైరన్ కవివలె అపురూప సౌందర్యవంతుడు తిలక్. అతనివలెనే ఆజన్మతః అనారోగ్య వంతుడు. అత్యంత సుకుమారి బైరన్‌వలెనే. వ్రాసిన ప్రతి కవితా రస మాధుర్యంతో తొణికిసలాడుతూ వర్థిల్లినవాడు తిలక్. బైరన్‌వలెనే తిలక్ కూడా జీవించాల్సిన వయస్సెంతో ఉండగానే అకాలంగా మృత్యువాత పడ్డాడు. అతనివలెనే తిలక్ కూడా బ్రతకడంకోసం కష్టపడాల్సిన అవసరంలేకపోయినా గాఢంగా విశ్వసించిన సత్యాలకోసం స్వీయ ఆలోచనలు కోసం బ్రతుకును కష్టపెట్టుకున్నవాడు.

బైరన్‌కీ తిలక్‌కీ అనేక విషయాలలో పోలికలున్నట్లే ఎన్నో విభేదాలుకూడా ఉన్నాయి. 1824లో బైరన్ గ్రీకు స్వాతంత్ర్య యుద్ధంలో పాల్గొని మరణించాడు. తిలక్ సంపూర్ణ మానవతావాది. బైరన్ అట్లుకాదు. “బైరన్ మానవజాతి పట్ల కొంత విద్వేషం ప్రకటించినవాడు.” “1819 లో జర్మన్ మహాకవి గెథే - బైరన్ ప్రఖ్యాత కావ్యం “డాన్ జువాన్” గురించి వ్రాస్తూ యిలా అన్నాడు: “ఈ కావ్యం మహత్తర ప్రతిభా సమన్వితమే

* ఈ శీర్షిక సంకలన కర్త నిర్ణయించినది. - సం ॥

కాని- దుర్భరమైన, కేవలం ఆటవికమైన మానవజాతిపట్ల విద్వేషాన్ని ప్రకటించడమే ఘోరం" (పుట181, ఇంగ్లీషు పొయిట్రీ యిట్స్ బ్యాక్‌గ్రౌండ్ అండ్ డెవలప్‌మెంటు- బై బి.ఆర్.మల్లిక్, యం.ఎ.పి.హెచ్.డి.) కాని తిలక్ కవితకు తిలకం దిద్దినది నవ మానవీయవాదం (అనగా యం. యన్. రాయ్‌గారి న్యూ హ్యూమనిజమ్ అని గాదు.)

ఆంగ్ల సాహిత్య విమర్శకులు బైరన్ కవితలో గంభీరతా – గభీరతలు లోపించాయని అంటారు. ప్రఖ్యాతకవి జాన్ కీట్సు 1819లో తన సోదరునికి ఉత్తరం వ్రాస్తూ ఇలా అన్నాడు. "నీవు తరచుగా నాకూ బైరన్‌కీ సాదృశ్యముందని అంటున్నావు. కాని అది సత్యంకాదు. మా ఇద్దరికీ ఉన్న పోలికలకన్న భేదాలే అధికమైనవి. అతను తాను దర్శించినవి మాత్రమే వర్ణిస్తాడు. నేను భావించిన వానిని వర్ణిస్తాను, నా మార్గం కష్టతరమైంది." ఈ విషయంలో కూడా తిలక్ బైరన్‌కీ విభేదం కనిపిస్తుంది. తిలక్‌ది కీట్సువలె భావనామయ మార్గం.

భావనామయ పద్ధతి అనడంలో అతడు కేవల భావవాది అని కాని, భావకవి అనికాని – అనడం కాదు; అతడు వాస్తవిక వాది. నిజానికి యుగధర్మం గుర్తించని ఏ కవిగాని బాహ్య వాస్తవికతని స్వీకరించకుండా సజీవ కవిత రచించలేడు. ఐతే యథామాతృకంగా సమాజ వాస్తవికతని స్వీకరించి, ఉన్నదున్నట్లు ఫోటోగ్రాఫు లాగి కాగితాలకెత్తడం రిపోర్టేజికి బలం చేకూర్చవచ్చు నేమోకాని కవితకు కాదు. బాహ్యావాస్త వికతను సృజనాత్మక ప్రతిభతో పునస్సృష్టించడంలోనే కవిత భాసిస్తుంది.

ఆధునికత్వం (మోడరనిజమ్) అనేమాట నేటి ప్రపంచమంతటా కళలలో ఒక వింతైన విచిత్ర సమస్యా సమన్వితమైన సంవిధానానికీ, శిల్పానికీ, రీతికీ మారుపేరుగా ఉపయుక్త మవుతూన్నది. అయోమయత ఆధునికతకు ప్రాణప్రదమనుకొని బుద్ధిపూర్వకంగా అనవగాహకమైన గుహ్యామార్గాలను ప్రవేశపెట్టడం బహుళంగ జరుగుతున్నది. ఈ అయోమయ స్థితి కవిత్వంలో కన్న చిత్రలేఖనంలో, మోడరన్, ఆర్ట్‌లో విస్పష్టంగా కనిపిస్తున్నది. ముఖ్యంగా ఆధునిక కవిత్వంలో సర్వేసర్వత్రా ప్రవేశపెట్టబడుతున్న అయోమయవాదం తిలక్ హృదయపూర్వకంగా ద్వేషించాడు. ఈ విషయాన్ని అనేక పర్యాయాలుగా స్పష్టపరిచాడు కూడా!

నవత రెండవ సంచికలో "నవత- కవిత" అనే సూత్రీకరణప్రాయమైన కవిత వ్రాశాడు. అది ఆధునిక కవితకు మానిఫెస్టో ఆనదగిన రచన. నవీన కవి మిత్రుడ్ని ఉద్దేశించిన లేఖా సంవిధానంలో ఈ రచన సాగింది. అందులో 'నత్తి మాటలు లేకుండా' – 'నీళ్ళు నమలకుండా' విస్పష్టం....... తన హృదయాన్నిలా ప్రకటించాడు :

# తిలక్ కవిత్వంలో విషాద అలంకారికత

- శ్రీ ఆర్వీయార్

**ఇం**గ్లీషులో 'ఇమేజరీ' అన్న పదానికి భావచిత్రణ అని తెలుగులో అంటున్నాం. ఇమేజ్ అంటే ప్రతిమ, విగ్రహం, బొమ్మ అన్న అర్థాలున్నాయి. ఆ సాదృశ్యంతో ఇమేజరీ అంటే ప్రతిమల చిత్రణ అనీ, దాన్నే భావాలని రూపుకట్టించడంలో పద్ధతిగా 'భావచిత్రణ' అనీ వాడుక చేస్తున్నారు. ఇలా భావాల చిత్రీకరణకి రచయితలు యెలా ప్రయత్నిస్తారు? కొన్ని అలంకారాలని ఆశ్రయిస్తారు. అలంకారయుతమైన భాషే - కవులా, రచయితలా హృదయస్థిత అనుభూతులని, మనోభావాలని అందిస్తుంది. అందుచేత ఇమేజరీ అంటే అలంకారికత అనవచ్చు. అలంకారయుతమైన భాషే కవిత్వ జీవధాతువు. నిత్య జీవిత వ్యవహారంలోని భాషలో కూడా ఈ అలంకారిక పదబంధాలు ఉంటూ వుంటాయి. కాని వాటి అనుభూతివాహకత్వం నిత్య జీవిత వ్యవహారంలో ఒరిపిడికి అరిగిపోతుంది.

కవిత్వంలో అలంకారయుత భాష ఎప్పుడూ మారుతూనే వుంటుంది. అందుచేతనే కవిత్వం సజీవంగా వుండ గలుగుతుంది. అలంకారిక భాష యెలా రూపు తీసుకొంటుంది? నిర్దిష్టంగా ఈ విధంగా అని చెప్పడం కష్టం. సామాన్యంగా అనుభవంలోకి వచ్చేవాటి మధ్య పోలికల్ని చూపిస్తు  ఏర్పడవచ్చు. ఒక దాన్ని సూచించి వేరే అర్థం స్ఫురించేటట్టు చెప్పవచ్చు. ఒక పదాన్ని దాని అసలు అర్థంతో కాక వేరే అర్థాన్ని అందించే తీరులో ప్రయోగించవచ్చు. ఇలా యెన్నో రకాలుగా భాషని అలంకారయుతంగా మలచుకోవచ్చు. దీన్నే ఆలంకారికత - అలంకారయుతమైనది - అని ప్రస్తావిస్తున్నాం. అలంకరించుకొనే సామాగ్రికి విడివిడిగా పేర్లు వున్నట్టే సాహిత్యరంగ అలంకారికతలో అలంకారాలకీ పేర్లు వున్నాయి. సంస్కృత సాహిత్యంలో అలంకార శాస్త్రం, లాక్షణిక శాస్త్రం అని ప్రత్యేక విభాగాలుగా యీ అంశాన్ని గురించిన అధ్యయనం సాగింది. అలంకారాల పేర్లు, శయ్య, రీతి, పాకం అనే విషయాల చర్చలు విస్తృతంగా సాగాయి. శబ్దాలంకారాలు అర్థాలంకారాలు

అని విడమరచి చెప్పేరు. భరతుడు నాలుగు అలంకారాలని చెపితే అప్పయదీక్షితుల నాటికి అవి 124 అయేయి. ఇదేవిధంగా గుణాలు, రీతులు, పాకాలు (ద్రాక్ష, కదళి అంటూ తెలుగు విద్యార్థులందరూ నేర్చుకుంటారు.) అర్థవృత్తులు లాంటి వర్గీకరణ కింద విస్తృతంగా లాక్షణిక చర్చలు వున్నాయి.

ఇపుడు ఈ విషయాల గురించి వివరించుకోవడం లేదు, వాటి మంచి చెడ్డల గురించీ పరిశీలించడం లేదు. ఏ అలంకారం వాడినా ఏ రీతిలో చెప్పినా, ఏ పాకం పట్టినా లక్ష్యం యేమిటి, అది నెరవేరిందా? ఆశించిన ప్రయోజనం సిద్ధించిందా అన్నదే ప్రస్తుతాంశం. కవి స్వభావాన్నిబట్టి కవిత్వం వుంటుంది. ఆ స్వభావం కవిత్వంలో ప్రసరిస్తుంది. కనక దానికి తగ్గరీతిలోనే కవిత్వం అలంకారికత వుంటుంది. కవి జీవిత దృక్పథం స్వభావాన్ని బట్టే యేర్పడుతుంది. ఆశావాదులనీ, నిరాశవాదులనీ, సరదా అయిన మనుషులనీ, ఏడుపుగొట్టు మొహంవాళ్లనీ మనుషులని గురించి అనుకుంటూ వుండడం తెలిసిన విషయమేకదా. ఇలా అనుకోవడానికి భూమిక వాళ్ల వాళ్ల స్వభావాలే. వ్యక్తుల స్వభావాన్ని బట్టి వాళ్ల ప్రవర్తన వుంటుంది. ఇదేవిధంగా కవుల స్వభావాన్ని బట్టి వాళ్ల జీవిత దృక్పథం, ఆ జీవిత దృక్పథాన్ని బట్టి వాళ్ల అలంకారికత వుంటాయి. శ్రీశ్రీది విప్లవ అలంకారికత. విశ్వనాథది పౌరాణిక అలంకారికత. ఈ దృష్ట్యా పరిశీలించినపుడు తిలక్ కవిత్వం భావవాద కవిత్వ ఛాయ కిందికి వస్తుంది.

"తిలక్ కవిత అభ్యుదయ కవిత్వం కొన్నిపాళ్లు, భావ కవిత్వం కొన్ని పాళ్లు కలిసిన మిశ్రమ రూపం" అని కుందుర్తి "మావాడు మహా గట్టివాడు" అన్న పీఠికలో వివరించాడు. ఇది అర్థజరతీయ న్యాయవతుగా వున్న వ్యాఖ్య. సగం అటూ సగం ఇటూ వుండడమనేది పొసగని విషయం. వస్తుతః యేమిటీ అని చూసినప్పుడు ఇలా సగం సగం వాటాలు నప్పవు. విశ్వవిద్యాలయ పట్టాలకోసం అయితే సగం వాటాల నప్పించి రాజీపడవచ్చు. కాని ఆ పద్ధతి మంచి విశ్లేషణకు ఉదాహరణగా పనికిరాదు.

తిలక్ గొప్ప భావుకుడు, అంటే కవిత్వం sensibility వున్నవాడు. రసార్ద్రహృదయుడు. ఏ కవికైనా వుండ వలసిన ప్రాథమిక గుణం ఇదే. అయితే యెవళ్లలో ఏ స్థాయిలో ఈ స్పందన శక్తి వుంటుందో దాన్ని బట్టి వాళ్లని ప్రస్తుతించడం జరుగుతుంది. ఆ తర్వాత వాళ్ల జీవిత దృక్పథాన్నిబట్టి, తాత్విక భూమికని బట్టి హెచ్చుతగ్గులు, నాయకత్వ స్థానాలు– అంటే యుగకర్తల దాకా – నిర్ణయమవుతూ వుంటాయి.

ఇలా విశ్లేషణ చేసినప్పుడు భావుకుడుగా తిలక్ ఉన్నత శ్రేణికవి. పునాది ఆధారంగా భావకవి. అభ్యుదయ కవితా వికాసం జరిగిన సాంఘిక నేపథ్యంలో గొంతు విప్పిన

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Tilak+Sahiti+Sandarsanam**

* * *